www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 14 మార్చి 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

**మున్సిపల్ మహిళా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం**



2



ఉద్యోగం అడిగే స్థాయి నుండి ఉద్యోగాలు కల్పించే స్థాయికి

లక్ష మంది బీసీలను పారిశ్రామికవేత్తలను చేసిన ఘనత మోదీదే

ఏటా 1.25 లక్షల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్న మోదీ

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

## వెనుకబడిన వర్గాలను తీర్చిదిద్దడమే..

# బీజేపీ లక్ష్యం

**కరీంనగర్, మార్చి 13(నినాదం న్యూస్):** దేశంలో ఆర్థికంగా వెనుకబడ్డ ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పనిచేస్తున్నారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు. ఆయా వర్గాల యువత ఉద్యోగాలు అడిగే స్థాయి నుండి ఉద్యోగాలు కల్పించే స్థాయికి తీసుకొచ్చేందుకు క్రుషి చేస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి సామాజిక్ ఉత్థాన్ ఏవం రోజ్‌గార్ అధారిత్ జనకల్యాణ్ పిఏం సూరజ్,పోర్టల్‌ను ప్రారంభం సందర్భంగా కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితోపాటు పలువురు జిల్లా ఉన్నతాధికారులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేతుల మీదుగా వెనుక బడిన వర్గాలకు చెందిన పారిశ్రామికవేత్తలకు రుణ చెక్కులను బండి సంజయ్ అందజేశారు. దీంతోపాటు పారిశుధ్య కార్మికులకు అందజేశారు. అనంతరం బండి సంజయ్ చేసిన ప్రసంగం.నరేంద్రమోదీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతోపాటు సమాజంలో అణగారిన వర్గాలకు చేయూత అందించేందుకు ఎంతో క్రుషి చేస్తున్నారు. వీరంతా ఉద్యోగాల కోసం ఎదురు చూసే స్థాయి నుండి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలుగా ఎదిగి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదిగేలా మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. మోదీకి దేశ ప్రజలే ఆయన కుటుంబం. పేదలే ఆయన కుటుంబ సభ్యులు. కేంద్ర పభుత్వం నుండి పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయి. పారిశ్రామికవేత్తలుగా ఎదిగే అవకాశం ఉన్నప్పటికీ ఆర్థిక సహకారం లేక ఇబ్బందులు పడుతున్న వెనుకబడిన వర్గాల వారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈరోజు ఏకంగా లక్ష మంది వెనుకబడినవర్గాల పారిశ్రామికవేత్తలకు రుణాల మంజూరు చేసే పత్రాలను మోదీ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా గొప్ప విషయం. గతంలో పైరవీ కారులే లబ్ది దారులను నిర్ణయించేవారు. మోదీ హయాంలో పైరవీకారుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్దిదారుల గుర్తింపు

మిగతా2లో

మహారాష్ట్ర బాబ్లీ కేసులో

బిలోలి సెషన్ కోర్టుకు

## హాజరైన ఎమ్మెల్యేలు

- గంగుల కమలాకర్, ప్రకాష్ గౌడ్, చింతకుంట విజయ రమణ రావు
- ఉత్తర తెలంగాణ ఎడారిగా మారితే చూస్తూ ఉండలేకపోయాం
- న్యాయస్థానం తీర్పును గౌరవిస్తాం ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, మార్చి 13(నినాదం న్యూస్ ):** తెలంగాణ ప్రాంత రైతుల భూముల ఎడారిగా మారుతుంటే చూస్తూ ఉండలేక ఆనాడు బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టి ఆందోళనలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. బుధవారం మహారాష్ట్రలోని బిలోలి సేషన్ కోర్టులో బాబ్లీ కేసు విషయంపై విచారణకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ , రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే లుహన్మంతు షిండే,కె ఎస్ రత్నం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ, మహారాష్ట్రలోని వివాదాస్పద బాబ్లీ ప్రాజెక్టుకు వ్యతిరేకంగాఆనాడు ధర్నా చేసేందుకు

మిగతా2లో

ప్రజలకు తాగునీటికి

# ఇబ్బందులు రావొద్దు

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ బ్యూరో, మార్చి 13(నినాదం న్యూస్):** ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా 3 నెలల పాటు మున్సిపల్, మిషన్ భగీరథ,ట్రాన్స్కో అధికారులు, కౌన్సిలర్లు బాధ్యతగా పనిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు.

2లో



NewsNinadam
newsninadam
ninandamtelugu
నినాదం



## వెనుకబడిన వర్గాలను తీర్చిదిద్దడమే బీజేపీ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

జరుగుతోంది. అట్లాగే నమస్తే పథకం కింద సఫాయి మిత్రలకు ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులతోపాటు పీపీఈ కిట్లను మోదీ పంపిణీ చేయబోతున్నారు. దేశంలోని 500 జిల్లాల నుంచి వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి 3 లక్షల మంది వెనుకబడిన వర్గాల లబ్ధిదారులకు ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. మోదీ ప్రభుత్వ సమాజంలో అణగారిన ఎస్సీ, ఎస్టీలతోపాటు వెనుకబడిన వర్గాలకు ఎంతో ప్రాధాన్యతనిస్తోంది. అట్లాగే అగ్ర కులాల్లోని పేదలకు సైతం రిజర్వేషన్లు అమలు చేస్తూ వారి ఉన్నతికి తోడ్పడుతోంది. పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ల ఆశయాలతో అంత్యోదయ ఆలోచనా విధానాన్ని మోదీ ప్రభుత్వం తూచ తప్పకుండా అమలు చేస్తూ సమాజంలో అసమానతలను తొలగిస్తూ పేదరిక నిర్మూలనకు కృషి చేస్తోంది. అందులో భాగంగానే 4 కోట్ల మందికి ఇండ్లు నిర్మించారు. 30 కోట్ల మందికి టాయిలెట్లు నిర్మించారు. దాదాపు 10 కోట్ల మందికి ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు అందించారు. 60 లక్షల మంది వీధి వ్యాపారులకు స్వనిధి యోజన ద్వారా రూ.10 వేల చొప్పున సాయమందించారు. ముద్ర యోజన ద్వారా ఐదున్నర కోట్ల మంది లబ్ది పొందారు. దేశంలోని నిరుపేదలు 21 కోట్ల మంది ప్రజలకు ఇన్సూరెన్స్ పథకాన్ని కొనసాగిస్తున్నారు.అట్లాగే ఎస్సీలకు మొట్టమొదటి సారి ఏకంగా 12 మంది దళితులకు, 27 మంది బీసీలకు, 8 మంది గిరిజనులకు స్థానం కల్పించారు. ముగ్గురు దళితులకు గవర్నర్ గా, గిరిజన మహిళ ద్రౌపది ముర్మును రాష్ట్రపతిగా చేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదే. దళితులు, గిరిజన, బీసీ వర్గాల యువత ఉద్యోగాల కోసం చెప్పులరిగేలా తిరిగే పరిస్థితి నుండి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగేలా చేయడమే లక్ష్యంగా మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. ఇప్పటికే ఏటా 1 లక్షా 25 వేల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతున్నారు.

## మహారాష్ట్ర బాబ్లీ కేసులో బిలోలి సెషన్ కోర్టుకు హాజరైన ఎమ్మెల్యేలు

(మొదటి పేజీ తరువాయి..)

అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత చంద్రబాబుతో పాటు మరో 14 మంది ఆందోళన లో పాల్గొనడం జరిగిందని అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం తమ పై లాఠీ ఛార్జి చేయడంతో పాటు నాన్ బెయిలేబుల్ కేసులు పెట్టిందని అన్నారు. తెలంగాణకు వర ప్రదాయిని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీళ్లు రాకుండా బాబ్లీపై నిర్మిస్తున్నా అక్రమ ప్రాజెక్టులకు నిర్మాణానికి వ్యతిరేకంగా ఆందోళన చేపట్టడం జరిగిందని అన్నారు.ఆనాడు అక్రమంగా లాఠీఛార్జ్ చేసి తీవ్రంగా గాయ పరిచారని , శ్రీరాంసాగర్ పైన ఆధారపడి ఉన్న లోయర్ మానేర్ డ్యాం మిడ్ మానేర్ ప్రాజెక్టులకు నీరు రాకుండా అప్పటిసమైక్య పాలకులు అడ్డ పడ్డారనిఅన్నారు.తమకు న్యాయస్థానాల మీద పూర్తిగా గౌరవం ఉందని..నేడు బిలోలి సెషన్ కోర్టుకు హాజరు కావడం జరిగిందని వెల్లడించారు .



# మున్సిపల్ మహిళా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం

● రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ బ్యూరో, మార్చి 13(నినాదం న్యూస్):** మున్సిపల్ మహిళా కార్మికుల సమస్యలన్నింటిని సానుకూలంగా పరిష్కరిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం నల్గొండలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ మహిళా కార్మికులు ,మెప్మా ఆర్ పి ల తో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఏప్రిల్ 1 నుండి ప్రావిడెంట్ ఫండ్ అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వపరంగా మహిళా కార్మికుల సమస్యలున్నటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని, కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆదుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల రూపాయల వరకు పరిమితిని పెంచడం జరిగిందని, ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని, నల్గొండ నియోజకవర్గంలో పదివేల ఇండ్లు నిర్మిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. నల్గొండ పట్టణంలో తాగునీటి ఇబ్బంది రాకుండా పట్టణంలోని 15 కాలనీలకు నీటి సరఫరా జరిగే విధంగా 2 కోట్ల రూపాయలతో పెద్ద పెద్ద ట్యాంకులను నిర్మిస్తున్నామని, 6 నెలల్లో వీటిని పూర్తి చేస్తామని, నల్గొండ పట్టణంలోని ప్రతి గల్లీలో సిమెంట్ రోడ్లను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్ లో మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడేలా చేయాలన్న ఉద్దేశంతో రానున్న 5 ఏళ్లలో లక్ష కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు ఇవ్వనున్నామని తెలిపారు. మహిళలలో ఉన్న నైపుణ్యాలను బయటకు తీసేందుకు నల్గొండలో 20 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు .120 మంది మహిళలకు ఉచితంగా తాను కుట్టుమిషన్లు ఇస్తున్నానని చెప్పారు. నెలకు 200 లేదా 300 మందికి టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి నల్గొండ పట్టణంలో మొత్తం 5000 మందికి కుట్టు మిషన్లు ఇచ్చి ఆర్థికంగా బాగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ మహిళా కార్మికులు కనిపించకుండా శ్రమ చేసే వారని ,మహిళా దినోత్సవం సందర్భంగా వారిని గుర్తించి సమ్మేళనం ఏర్పాటు చేయడం సంతోషమని అన్నారు .మహిళా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం కనిపించకుండా పనిచేసే వారికి గుర్తింపు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి కింద ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, ఎల్పీజీ సౌకర్యం వంటివి ప్రవేశపెట్టడం జరిగిందని ,వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ డీఆర్ఓ డి రాజ్యలక్ష్మి, నల్గొండ ఆర్డీవో రవికుమార్ ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి , మునిసిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ ,ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మహిళా కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

# ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రావొద్దు

● రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ బ్యూరో, మార్చి 13(నినాదం న్యూస్):** ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు రాకుండా 3 నెలల పాటు మున్సిపల్, మిషన్ భగీరథ,ట్రాన్స్కో అధికారులు, కౌన్సిలర్లు బాధ్యతగా పనిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని బుధవారం ఆయన నల్గొండ మున్సిపాలిటీలో తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాలపై కౌన్సిలర్లు, అధికారులతో సమావేశమయ్యారు. వర్షాలు లేక ఈ సంవత్సరం బోర్లన్నీ ఎండిపోయాయని, 3 నెలలపాటు ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు .కర్ణాటకలో సైతం తాగునీటికి తీవ్ర సమస్య ఉందని, బెంగళూరు పట్టణంలో తగు నీటి సమస్య ఉందని, కర్ణాటక నుండి తెలంగాణకు తాగునీటిని తీసుకువచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో త్వరలోనే కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రిని కలవనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరిస్థితులలో మున్సిపల్ అధికారులు తాగునీటితో పాటు ,శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించకర్వర అన్నారు. 25 సంవత్సరాలలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడు రాలేదని, అందువల్ల నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అందరూ బాధ్యతగా పనిచేయాలని కోరారు. తాగునీటి సరఫరా విషయంలో నిధులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ఎన్ని ట్యాంకర్లు కావాలన్నా తెప్పిస్తామని, అదే సమయంలో తాగునీటిని వృధా చేయవద్దని, జాగ్రత్తగా వాడాలని, అవసరమైతే ముడి నీటిని కూడా సరఫరా చేస్తామన్నారు. వేసవిలో విద్యుత్ సమస్య రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకో వాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు ఉన్నచోట తక్షణమే పరిష్కరించాలని, విద్యుత్ లైన్లు మార్చాల్సిన చోట, ట్రాన్స్ఫార్మర్లు, ఇతర మెటీరియల్ అవసరమైతే బడ్జెట్ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని ఆయన విద్యుత్ అధికారులను ఆదేశించారు.పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ కొన్ని వార్డులలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని, పట్టణంలో రోజు మార్చి రోజు 20 నుండి 30 నిమిషాలు తాగు నీరు వస్తున్నదని, కొన్నిచోట్ల లీకేజీలు అవుతున్నాయని, వాటిని అరికట్టాలని కోరారు.జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన మాట్లాడుతూ తాగునీటికి సమస్యలు ఉంటే అవసరమైతే అదనపు ట్యాంకర్లను పంపించి తాగునీటిని సరఫరా చేస్తామని, అయితే తాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని, ప్రత్యేకించి తాగునీటిని వృధా చేయవద్దని, తోటలకు,గార్డెన్ కు, ఇల్లు శుభ్రం చేసుకునేందుకు, ఇతర పనులకు తాగునీటిని వాడవద్దని,వీటికి ముడి నీటిని సరఫరా చేస్తామని తెలిపారు. అంతకుముందు మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటేశ్వర్లు జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సరఫరా పై వివరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, ట్రాన్స్కో ఎస్ ఈ చంద్రమోహన్, ఆర్డిఓ రవికుమార్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, కౌన్సిలర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి





**● జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన**

**నల్గొండ బ్యూరో, మార్చి 13(నినాదం న్యూస్):** పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. బుధవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ చందనా దీప్తితో కలిసి ఏఆర్వోలు, పోలీసు అధికారులతో పార్లమెంటు ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్లు, ర్యాంపులు, విద్యుత్తు, ఫర్నిచర్ వంటి కనీస సౌకర్యాలు ఉండేలా చూడాలని ,ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు పై 2 రోజుల్లో నివేదిక సమర్పించాలని,ఎక్కడైనా పోలింగ్ కేంద్రం లొకేషన్ మార్చాల్సి వస్తే రెండు రోజుల్లో తెలియజేయాలని చెప్పారు. మరోసారి బిఎల్ఓ నియామకాలను సరిచూసుకోవాలని ,ఎవరైనా బదిలీ అయి ఉంటే ఆ మార్పులు అన్నింటిని సరిచేసి నివేదిక సమర్పించాలన్నారు. హోం ఓటింగ్ కు సంబంధించి ఎన్నికల కమిషన్ ఈ విడత 85 సంవత్సరాల కు పెంచినందున 12 – డి పై శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు పై పోలీసు అధికారులతో చర్చించి రూపొందించాలని, అలాగే ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, రిసెప్షన్ కేంద్రాలను గుర్తించాలని, ఎన్నికలకు నియమించిన అన్ని బృందాలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, పోలీసు సిబ్బందితో కలిపి శిక్షణ నిర్వహించాలని చెప్పారు .అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ఎన్నికల ప్రణాళిక రూపొందించాలని ,ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి, వి ఎస్ టి, వివి టి, ఎం సి సి బృందాలను నియమించాలని,సెక్టోరల్ అధికారులను ముందే గుర్తించి సిద్ధం చేసుకోవాలని ,సెక్టార్ల అధికారులు వారికి కేటాయించిన సెక్టర్లను మూడుసార్లు సందర్శించాల్సి ఉంటుందని ,పోలీసు అధికారులతో కలిసి సందర్శించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి, సువిధ పర్మిషన్లు, తదితర అంశాలపై ఆమె సమీక్షించారు.జిల్లా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ నామినేషన్లు ఇతర సమయాలలో బందోబస్తు ఏర్పాటు చేయాలని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పాటించిన అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ కొత్తగా ఎన్నికల సంఘం జారీ చేసే సూచనలను సైతం దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జే .శ్రీనివాస్ ,అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఏఆర్వోలు, పోలీసు అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన పల్ల మురళీధర్ ....

**సుల్తానాబాద్, మార్చ్ 13 (నినాదం న్యూస్):** శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ అభివృద్ధిలో భా గస్వామ్యులమై ఆలయాన్ని అన్ని రకాలుగా అ భివృద్ధి పరచడమే లక్ష్యంగా పని చేస్తానని ఆ లయ నూతన చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చే పట్టిన పల్ల మురళి పేర్కొ న్నారు.ఈ మేరకు బు ధవారం మండల కేంద్రంలోని శ్రీ వేణు గోపాల స్వామి ఆలయ నూతన పాలకవర్గాన్ని కరీంన గర్ దేవాదాయశాఖ అధికారి నీ సుజాత రెడ్డి ప్ర మాణ స్వీకారాన్ని నిర్వహించారు డైరెక్టర్లుగా ఎ లిగేటి రాజేశం,ముస్త్రాల శ్రీదేవి,మ్యాథరి దుర్గ య్య,ఓజ్జా సుమన్లచే ప్రమాణ స్వీకారం నిర్వ హించిన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో దేవాలయ చైర్మన్ బాధ్యతలు అప్ప గించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో నిధులు వెచ్చించి రానున్న రోజుల్లో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాలకవర్గ సభ్యులను మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు, సింగిల్ విండో చైర్మన్ శ్రీ గిరి శ్రీనివా స్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మినుపాల ప్రకాష్ రా వు,సాయిరి మహేందర్,అంతటి అన్నయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్లతోపాటు మండల కేంద్రంలోని వ్యా పార వాణిజ్య వర్గాలతో పాటు పలువురు చైర్మ న్ పాలకవర్గ సభ్యులను పూలమాలలు శాలువా బోకేలతో ఘనంగా సన్మా నించారు. ఈ కా ర్యక్రమంలో అర్చకులు ఎండోమెంట్ సభ్యులు రత్నాకర్ తో పాటు పెద్ద సంఖ్యలో పలువురు పాల్గొన్నారు.



# యాదవ, కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం

**● మేకల మారుతి యాదవ్**

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 13 నినాదం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన మంత్రివర్గ సమావేశంలో పలు సామాజిక వర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడంలో భాగంగా రాష్ట్రంలో 20% జనాభా ఉన్న యాదవ,కురుమలకు కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేయుటకు నిర్ణయం తీసుకున్నందుకు మంత్రివర్గానికి అభినందనలు మరియు ఇట్టి నిర్ణయం తీసుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు మరియు యాదవ, కురుమ ల సమస్యల గురించి ఎప్పటికప్పుడు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తున్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదములు అలాగే వీలైనంత త్వరగా దీన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి ప్రతి సంవత్సరం బడ్జెట్ కేటాయించినట్లయితే యాదవ కురుమ సోదరులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుటకు ఉపయోగపడుతుందని మేకల మారుతి యాదవ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది.





## మునిపల్లి లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చ్ 23 (నినాదం న్యూస్ )** మండల కేంద్రమైన మునిపల్లిలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా.రూ 15 లక్షల సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. సీసీ రోడ్డుకు సంబంధించి బుధవారం రూ. 5 లక్షల పనులకి కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజు కుమార్,గ్రామ శాఖ అధ్యక్షుడు రాజుపాటిల్, వీరన్న పాటేల్ ,నరేందర్ గౌడ్, పరమేశ్వరరావు, నిసార్, రాందాస్, సిరాజుద్దీన్, మహేం దర్ , తాజా మాజీ వార్డ్ మెంబర్లు బోయిని శ్రీనివాస్, బోడి మల్లన్న ఇం దూరు పాండు జగదీశ్వర్ చారి, రొడ్డ కుమార్, కోనాపురం అశోక్, బాయి కాడ యాదయ్య చిరంజీవి అశోక్ బోయిన శివన్న, బోయినీ నర్సింలు, జనార్ధన్ ,గడ్డ మీద శ్రీను, అరుర్ అంజయ్య, గడీల ఈశ్వరయ్య , రవి, డప్పు రాజు, స్వామి దాస్, కొనపురం రాజు , వడ్ల ప్రభు పాల్గొన్నారు.

## తలసేమియా బాధితుల కోసం

## 18వ సారి రక్తదానం చేసిన గంట




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి13 నినాదం న్యూస్:** సెంటినరీ కాలనీలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలెసేమియా వ్యాధిగ్రస్తులకు ప్రతి సంవత్సరం రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన రక్తదాన కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి 18వ సారి రక్తదానం చేయడం ద్వారా తోటి వారికి ఆదర్శంగా నిలవడం జరిగింది. ప్రతి సంవత్సరం పాల్గొంటూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి ని స్వచ్ఛంద సంస్థ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం గంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడిన వాళ్ళం అవుతాము మరియు మన రక్తం రిఫ్రెష్ అవ్వడం వల్ల ఆరోగ్యంగా ఉంటాం కావున ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం చేయడానికి ఎప్పుడు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కాటం సత్యం, టీజిబికేస్ నాయకులు శ్రీకాంత్ మరియు సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల విద్యార్థికి అస్వస్థత

**మంథని మార్చి 13 (నినాదం న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ సంవత్సరం బుధవారం రోజున కస్తూర్బా గాంధీ కళాశాలకు చెందిన రోజా అనే విద్యార్థి పరీక్ష సమయంలో ఒక్కసారిగా కింది పడిపోవడంతో గమనించిన అధ్యాపకులు స్థానికులు హుటా హుటి న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని రోజాను మెరుగైన వైద్యం కోసం పెద్దపల్లి తరలించినట్టు వైద్యులు తెలిపారు. వైద్యం చేసిన అధికారులు విద్యార్థి పరిస్థితులు బాగానే ఉన్నట్లు తెలిపారు.

### ఘనంగా కుమ్మర ఆడపడుచు

## తెలుగు కవయిత్రి మొల్ల జయంతి



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మార్చి13 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం లోని ఐబీ గెస్ట్ హౌస్ లో శాలివాహన కుమ్మరి సంఘం నాయ కులు సముద్రాల తిరుపతి ఆధ్వర్యంలో కుమ్మర ఆడ పడుచు తొలి తెలుగు కవయిత్రి మొల్ల 583వ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅధితులుగా జెడ్పీటీసీ గుడాల అరుణ వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.మన పూర్వీకుల చరిత్రలు నేటి తరానికి స్ఫూర్తి నిస్తాయని,శాలివాహన కుమ్మర సంఘం ఆధ్వర్యం లో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సముద్రాల తిరుపతి అన్నారు.చరిత్రలో కుమ్మర స్థానం గురించి భవిష్యత్తు తరాలకు తెలిపి స్ఫూర్తి పొందలన్నదే మా ప్రయత్నం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి గుడాల అరుణ-శ్రీనివాస్ గారు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటకం అశోక్, పాక్స్ ఛైర్మన్ తిరుపతి రెడ్డి , సీనియర్ నాయకులు వామన్ రావు, కులసంఘం నాయకులు సముద్రాల తిరుపతి, పోతుగంటి సమ్మయ్య, కుమ్మర సంఘం యువజన నాయకులు పెద్దపెల్లి సందీప్ రాజ్, సముద్రాల రాజశేఖర్, పోతుగంటి నాగరాజు, గనపురం రాజయ్య, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

### మల్లికార్జున స్వామి, కళ్యాణ

## మహోత్సవానికి అడ్లూరి



**ధర్మారం మార్చి 13 (నినాదం న్యూస్):** మండలంలోని చామన పెల్లి గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే మల్లికార్జున స్వామి కళ్యాణం మరియు బుదవారం రోజున శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ నాగవెల్లి పట్నాల మహోత్సవనికి ప్రభుత్వ విప్ అడ్లురి లక్ష్మణ్ కుమార్ వచ్చి మల్లికార్జున స్వామి దర్శించుకున్నారు. ఒగ్గు పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాలను అందించారు,వారి వెంట శైలేందర్ రెడ్డి రాగా ఇరువురికి ఘనంగా సన్మానించిన యాదవ సంఘం నాయకులు, విగ్రహ దాత మరియు కాంగ్రెస్ నాయకులు పాలమాకుల మాధవ రెడ్డిని సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో,పెద్దపెల్లి జిల్లా గొర్ల కాపర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పుల నాగరాజు యాదవ్, కొమ్మ లచ్చయ్య , వేల్పుల మల్లయ్య, ఆవుల సంపత్, మారం ఐలయ్య,మారం సదయ్య,ఆవుల శ్రీను, సందినెని రాజుమల్లు, వేల్పుల శంకరయ్య,దాడి గోపాల్, మరియు చామనపల్లి మల్లికార్జున స్వామి భక్తులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు..

### అలరించి విద్యార్థినిల ప్రదర్శనలు



**మిర్యాలగూడ, మార్చి 13(నినాదం న్యూస్)** జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మిర్యాలగూడ నందు ఈరోజు పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన . ఈ కార్యక్రమమం పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎన్ విజయ కుమారి అధ్యక్షతన పాఠశాలల్లో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ విజయకుమారి మాట్లాడుతూ విద్యార్థులం దరూ క్రమశిక్షణతో మెలిగి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని భవిష్య త్తులో ఉన్నత స్థాయి అధిరోహించాలని కోరారు.ఈ సందర్భంగా అల్లాని వెంకటేశ్వర్లు శ్రీదేవి దంపతులు పదో తరగతి విద్యార్థులకు 148 మందికి పరీక్షా సామాగ్రి అయిన పౌచ్, ప్యాడు, పెన్నులు అందజేశారు. పదవ తరగతిలో అత్యధిక జీపీఏలు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా విద్యార్థుల్ని ఉద్దేశించి అల్లాని వెంకటేశ్వర్లు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కే విజయలక్ష్మి, రజితమ్మ, సునంద, ప్రమీల, విజయదుర్గ విజయలక్ష్మి, గీత, రేణుక, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఎండ దెబ్బకు గురి కాకుండా ఉపాధి పనులు ఉదయమే చేయాలి





### ఎంపిడిఓ శేషగిరిశర్మ

**మిర్యాలగూడ, మార్చి 13:(నినాదం న్యూస్)** ఉదయం 9గంటల లోపు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పధకం పనులను కూలీలు చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ కోరారు. బుధవారం మిర్యాలగూడ మండలం బొట్యాగానితండాలో ఉపాధి పనులను పరిశీలించారు. రామావత్ సూరమ్మ పొలం నుండి ఫీడర్ ఛానల్ పూడిక తీసే పనులను మవుతున్న ఎండలలో పని చేసి ఎండ దెబ్బకు గురి కావద్దని, ఉదయం పూట పనులు చేసుకోవాలని ఆయన కోరారు. ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని కోరారు. కూలీలకు వడదెబ్బ తగలకుండా ఓఆర్ ఎస్ పాకెట్లు అంద జేయాలని కోరారు. సుమారు 108 ఉపాధి కూలీలతో మాట్లాడుతూ కనీసం 272రూపాయలకు తక్కువ కాకుండ పనులు చేయాలని కోరారు. అదేవిధంగా కిష్టాపూర్ గ్రామపంచాయతీలోని హరితహారం నర్సరీ ఎంపీడిఓ పరిశీలించి మొక్కలు ఎండి పోకుండా కాపాడాలని కోరారు. ఆయన వెంట ఉపాధి హామీ పథకం ఎపిఓ కళావతి, టెక్నికల్ అసిస్టెంట్ రాజేశ్వరి, సిబ్బంది ఉన్నారు.

# ఏకరూప దుస్తులను మహిళా సంఘాలచే కుట్టించాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్





**వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 13(నినాదం న్యూస్)** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైన ఏకరూప దుస్తులను స్వయం సహాయక బృందాల ద్వారా కుట్టించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో స్వయం సహాయక బృందాల బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల పై డీఆర్డీవో, విద్యా, సంక్షేమ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టించి ఇవ్వడం జరుగుతుందని ఈసారి జిల్లాలోని స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడం ద్వారా వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి సకాలంలో ఏకరూప దుస్తులను అందజేసేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఏకరూప దుస్తుల కుట్టుట కోసం మార్చి 15వ తేదీలోగా స్వయం సహాయక బృందాలను (సెల్ఫ్ హెల్ప్ (గ్రూప్) గుర్తించాలని డీఆర్డీవోకు సూచించారు. మార్చి 31వ తేదీ లోపు విద్యార్థుల నుంచి కొలతలు తీసుకొని కుట్టడానికి పంపించే ఏర్పాట్లు చేయాలన్నారు. దుస్తుల కోసం వచ్చే బట్టను ముందుగా కట్టింగ్ కేంద్రాలను పంపించి అక్కడి నుంచి వాటిని కుట్టేందుకు మండలాల వారీగా స్వయం సహాయక బ్రుందాలకు పంపించే ఏర్పాట్లు చేసేలా ఎంఈవోలకు బాధ్యతలు అప్పగించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో ఉమాదేవి, బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ఎస్సీడీడబ్ల్యూవో నుషిత, విద్యాశాఖ అధికారులు యుగంధర్, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వచర్లలో సిసి రోడ్డుల పనులు ప్రారంభం

**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 13 నినాదం న్యూస్:** రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కుర్మపల్లిలో ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మంజూరైన 10 లక్షల అంచనగల రెండు సిసి రోడ్ పనులను మధ్యాహ్నం గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చాలా కాలంనుండి బురదమయంతో బాధపడుతు కాంగ్రెస్ నాయకులద్వారా శ్రీధర్ బాబు దృష్టికి తీసుకురాగ హామీఇచ్చిన మాటతో మంజూరిచేయడంపట్ల మంత్రికి వాడప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామకాంగ్రెస్ అధ్యక్షులు కొలిపాక సారయ్యు, యంపిటీసి కొట్టె సందీప్, మాజీ జడ్పీటీసి గంట వెంకట రమణరెడ్డి, మాజీ సర్పంచులు దేవ రామస్వామి, తాజా మాజీ



సర్పంచ్ గంట పద్మ, మాజీ ఉపసర్పంచులు ముచ్చకుర్తి శ్రీనివాస్, వేము కనక య్య, కాంగ్రెస్ నాయకులు వేముల వెంకటేశ్వర్లు, వీరబోయిన రాజమౌళిగౌడ్,వేముల సంపతి, రేండ్ల కృష్ణమూర్తి, ఈరు సతీష్, దాసరి మనోజ్, వేముల చంద్రయ్య, చొప్పరి రాజయ్య,వేముల అనీల్ నేత, గ్రామస్తులు వేముల రాజయ్య,అప్పాల మధునయ్య, దాసరి పోశం, బిల్ల సుదర్శన్, బూర్ల పున్నంచంద్రయ్య, వేము జయ, బిల్ల సరస్వతి, పెద్ది సుగుణ, వేముల భూమక్క, బూర్ల పోసాని పాల్గొన్నారు.

# బేటి బచావో బేటి పడావోపై ప్రజలకు అవగాహన

**మంథని మార్చి 13( నినాదం న్యూస్):** ముత్తారం మండలం సర్వారం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం సభ్యులచె పరిసరాల పరిశుభ్రత డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు , ఆడపిల్లలని పుట్టనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్ధం బేటి బచావో బేటి పడావో అని ప్రజలకు అవగాహన బుధవారం కల్పించడం జరిగింది. ప్రభుత్వ పథకాల పైన అవగాహన కల్పించడం జరిగింది. యువత పెడదోవ పట్టకుండా మంచి మార్గంలో నడవాలని నేటి యువత 30 సంవత్సరాలు నిండకుండానే యాక్సిడెంట్లలో అనారోగ్యాలతో చాలామంది యువత మరణాలపాలవుతున్నారు. తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగులుస్తున్నారని నేటి యువత రేపటి దేశ భవిత అని యువతరం గ్రహించాలని తల్లిదండ్రులు కన్న కలలు నిజం చేయాలని పాటల రూపంలో అవగాహన కల్పించడం జరిగింది.అలాగే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలో అమలవుతున్న రెండు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి పి ఆర్ ఓ



ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు జనగామ రాజనర్సు ఈదునూరి పద్మ కోండ్ర వెంకన్న గౌడ్ ఇల్లందుల మల్లేష్ గౌడ్ సలేంద్ర రాజన్న దీకొండ శ్రావణ్ బుర్ర శంకర్ కన్నూరి రేణుక కట్కూరి శ్రీవల్లి గ్రామ ప్రజలు పాల్గొనడం పాల్గొన్నారు.

## అవినీతి అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి...

**జమ్మికుంట మార్చి 13(నినాదం న్యూస్):** అవినీతి అధికారులపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాములు డిమాండ్ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమాయక రైతులు రిజిస్ట్రేషన్



ల కోసం తహసిల్దార్ ఆఫీస్ కు పోతే పట్టాదారు పాస్ బుక్ కు ఆధార్ కార్డ్ కు ఒక అక్షరం తేడా ఉన్నాగాని వేలాది రూపాయలు డిమాండ్ చేస్తూ డబ్బులు ఇస్తేనే రిజిస్ట్రేషన్ అయితది లేకపోతే కాదు అనే రీతిలో డబ్బే ప్రధాన వనరుగా భావించి అవినీతి తహసిల్దార్లు కోట్లాది రూపాయలు,కోట్ల ఆస్తులు సంపాదించినారని అన్నారు. ఈ అవినీతి అధికారులు లంచాలు తీసుకుంటే వణుకు పుట్టే విధంగా ఏసిపి అధికారుల దాడులు నిర్వహించాలని కోరారు.జమ్మికుంట తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న రజనీ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు చేయడానికి స్వాగతిస్తున్నామని ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని సమాచారంతో సోదాలు నిర్వహించడం శుభ పరిణామమని అన్నారు. ఏసీబీ అధికారులు హనుమకొండలోని కే ఎల్ ఎన్ రెడ్డి కాలనీలో తాశీల్దారు నివాసంతో పాటు బంధువుల ఇళ్లల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో వివిధ గవర్నమెంట్ ఆఫీసులలో విధులు నిర్వహిస్తున్న అవినీతి ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, వ్యవసాయ శాఖ అధికారులను గుర్తించి వారి ఇండ్లలో వారి బంధువుల ఇండ్లలో కూడా ఏసీబీ అధికారులు మరిన్ని దాడులు చేయాలని ఎలాంటి నాయకుల ఒత్తిళ్లకు బెదిరకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు


### డిఅండ్ఎమ్ హెచ్ఓ ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి, మార్చి 13 (నినాదం న్యూస్):** జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రులలో ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. బుధవారం ప్రైవేటు ఆసుపత్రులకు, సింగరేణి, ధన్వంతరి ఎన్టిపిసి ఆసుపత్రులకు గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం 1994, క్లినికల్ ఎస్టాబ్లిషిమెంట్ యాక్ట్ 2010, యంటిపి యాక్ట్, బర్త్ మానిటరింగ్ సిస్టమ్ గురించి పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ లేదా పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసినవారికి, చేయించుకున్నవారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం 3సం.ల వరకు జైలు శిక్ష మరియు రూ.10,000 లు జరిమాన విధించబడుతుందని తెలిపారు. అలాంటి ఆసుపత్రులు డయాగ్నొస్టిక్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ద్వారా స్కానింగ్ చేసిన ప్రతి గర్భవతి వివరాలు ఫామ్ ఎఫ్ లో నింపి ఆ వివరాలను అన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రైవేట్ నర్సింగ్ ఆసుపత్రులు అనవసర సీజెరియన్ ద్వారా ప్రసవాలు చేయకూడదని సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ సీజెరియన్ శాతం తగ్గించాలని పేర్కొన్నారు. సాధారణ ప్రసవాల వల్ల తల్లి బిడ్డకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వారికి తెలియాచేయాలని అన్నారు. ఆసుపత్రుల అనుమతులు లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యంటిపి అనుమతి లేకుండా ఏవరైనా గర్భస్రావాలు చేయకూడదు యంటిపి యాక్ట్ క్రింద సులువుగా అనుమతి పొందవచ్చని తెలిపారు. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రి ఈ వెబ్ సైట్ లలో ప్రతి నెల వివరాలను నమోదు చేయాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి వ్యక్తికి ఏబిడిఎం వెబ్ సైట్ ద్వారా అభా కార్డు జనరేట్ చేయాలి అని అవగాహన కల్పించారు. కార్యాక్రమములో డా. పి. కృపాబాయి, డిప్యూటి డిమ్అండ్ హెచ్ఒ డా. వాణిశ్రీ, డా. రాజమౌళి, ప్రోగ్రమ్ అధికారులు, శ్రీ యస్. వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమో తదితరులు పాల్గోన్నారు.

## వడ్ల వ్యాపారాల వల్ల రైతుల నష్టపోతున్నారు

**కోదాడ,మార్చి 13(నినాదం న్యూస్):** వడ్ల వ్యాపారుల వల్ల తీవ్రంగా రైతులు నష్టపోతున్నారని అధికారులు స్పందించి లైసెన్సులు లేకుండా వ్యాపారం చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామానికి చెందిన రైతు వేముల వెంకటేష్ బుధవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం



లో వినతిపత్రం అందజేస్తారు. గ్రామంలో యాసంగి సీజన్ లో లైసెన్సులు, బిల్లు బుక్ లు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్నారని, క్వింటాల ద్వారా కాకుండా 70 కేజీల వడ్ల బస్తాకు ఐదు కేజీల మేర తరుగు తీస్తున్నారని ఆయన ఆరోపించారు. గత సీజన్లో గ్రామానికి చెందిన ఓ వడ్ల వ్యాపారి చేతిలో నేను మా నాన్న పూర్తిగా మోసపోయామని ఆయన పేర్కొన్నారు. ఇలా రైతులను మోసం చేస్తున్న వడ్ల వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కబ్జాకు గురైన రహదారిని పునరుద్ధరించాలని కమిషనర్‌కు ఫిర్యాదు



**జమ్మికుంట మార్చి 13(నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు వరద కాలువ పక్కనుండి 12 ఫీట్ల రహదారి కబ్జాకు గురైందని కబ్జాకు గురైన రహదారిని పునరుద్ధరించాలని బుధవారం జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు.గతంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కి ఈ విషయంపై విన్నవించగా వారు కబ్జా చేసినటువంటి రహదారి క్లియర్ చేయడం జరిగిందన్నారు. అయితే ఈమధ్య మళ్లీ భూ యజమాని పురం శంకర్, పురం వైకుంఠం తిరిగి మరల రహదారికి అడ్డంగా గోడ నిర్మాణం చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు.ఈ విషయమై మళ్ళీ బుధవారం 8వ వార్డు ప్రజలతో కలిసి కాంగ్రెస్ నాయకులు జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ని కలిసి అట్టి నిర్మాణాన్ని ఆపి రహదారినీ పునరుద్ధరించాలని భూ యజమానిపై ఫిర్యాదు చేశారు. ఈ విషయమై స్పందించిన కమీషనర్ అక్రమంగా నిర్మాణం చేస్తున్న గోడను తక్షణమే ముందస్తుగా కూల్చివేసి విచారణ చేపట్టాలని క్రింది స్థాయి అధికారులకు ఆదేశాలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జమ్మికుంట కాంగ్రెస్ పట్టణ నాయకులు కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్ ,ఎండి సలీం, యగ్గని శ్రీనివాస్, చిన్నింటీ నాగేంద్ర 8వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సెంటినరీకాలనీలో కవితక్క జన్మదిన వేడుకలు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 13 నినాదం న్యూస్:**రామగిరి మండలంలోని సెంటినరీకాలనీలో బుధవారం జాగృతి అధ్యక్షురాలు మైదం స్వప్న ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవితక్క 46వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆరెస్, టీబీజీకేఎస్ ముఖ్య నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో కవితక్క మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, వైస్ ఎంపీపీ కాపురవేన శ్రీదేవి - భాస్కర్, నాయకులు నాగేల్లి సాంబయ్య, దేవ శ్రీనివాస్, మేడగోని రాజన్న, పింగిలి సంపత్ రెడ్డి, దాసరి మల్లేష్, కేశవరావ్, శ్రీకాంత్ రావు, సైండ్ల సత్యనారాయణ, మైదం సతీష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం

● మంథని డివిజన్ అధ్యక్షుడు పార్వతి కిరణ్



**మంథని మార్చి 13( నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా మున్నూరు కాపులు ఎంతోమంది పేదరికం. జీవితాలను గడుపుతున్నారని మున్నూరు కాపుల అభివృద్ధి కొరకై ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదుగుదలకు రాష్ట్రంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం మంథని డివిజన్ అధ్యక్షుడు పార్వతి కిరణ్ పటేల్ కోరడం జరిగింది. దానికి మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ గవర్నమెంట్ ఏర్పడిన వెంటనే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని అదేవిధంగా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటు మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన మంత్రి శ్రీధర్ బాబు కు మంథని డివిజన్ మున్నూరు కాపు సంఘం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాము.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా గూడెంఘాట్ గ్రామానికి చెందిన సుమలత (30)అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఏస్ ఐ.మహేందర్ తెలిపారు.సుమలత కు 12 సంవత్సరాల క్రితం రాజ్ కుమార్ అనే వ్యక్తి తో వివాహం కాగా,బ్రతుకు తెరువు కోసం గత సంవత్సరం తల్లి గారి ఊరు గుడెన్ ఘాట్ కు వచ్చి 12 ఎకరాల భూమి కౌలుకు తీసుకుని పత్తి పంట వేశారు,పంట దిగుబడి రకా పోవడం,అప్పులు పాలు కావడంతో తీవ్ర మనస్థాపానికి గురై మంగళవారం రోజున పురుగుల మందు తాగి,ఇంట్లో అపస్మారక స్థితిలో ఉండగా తల్లిదండ్రులు ఆసిఫాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా,చికిత్సా పొందుతూ భుదవారం రోజున మృతి చెందినట్లు పోలీసులకు పిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు

● జనగామ శివాలయం ఆలయ చైర్మన్ జనగామ నారాయణ



**గోదావరిఖని మార్చి 13 (నినాదం న్యూస్):** ప్రజా నాయకుడు అభివృద్దే లక్ష్యంగా, నియోజకవర్గ ప్రజలు కుటుంబ సభ్యులుగా భావించే, మంచి మనసున్న నాయకుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్, మనాలి ఠాగూర్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు.

# పరీక్ష ప్యాడ్స్, పెన్నుల పంపిణీ

**మంథని మార్చి 13 (నినాదం న్యూస్):** ఖమ్మంపల్లి గ్రామంలో బిసి విద్యార్థి సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సమయంలో ఉపయోగపడే పెన్స్, పరీక్ష ప్యాడ్స్ నీ బుధవారం అందజయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి ఉత్తీర్ణత లో 10 జిపియే సాదించిన విద్యార్థులకు మొదటి బహుమతి గా 5016 రూ అందిస్తానని చెప్పడం జరిగింది. విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని భవిష్యత్తులో అన్ని రంగాలలో రాణించాలని ఈ



సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం నాయకులు రాఘవచారి ,విశ్వ రామ్ గౌడ్, రాకేష్ సాయిరాం పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ కొండ శంకర్

**మంథని మార్చి 13 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలో పలు వివాహలకు హాజరై నూతన వధూవరులను మంథని ఎంపీపీ కొండ శంకర్ ఆశీర్వదించారు. బుధవారం శివ కిరణ్ గార్డెన్లో రౌతు శారద-వెంకన్న కుమార్తె రమ్య శ్రీ - సాయి అదేవిధంగా మహాలక్ష్మి గార్డెన్లో కటకం స్వరూప - శ్రీనివాస్ ల కుమార్తె శిరీష -శ్రీకాంత ల వివాహానికి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.



# పదవ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**మంథని మార్చి 13( నినాదం న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు నాట్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ లలిత పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ... విద్యార్థి దశలో పదవ తరగతి ముఖ్యమైనదన్నారు. ఈ దశలో మంచి నడవడిక, పట్టుదలతో కష్టపడి చదివేతత్వం నిలబడుతుందని భవిష్యత్తులో వీటి ఆధారంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మాదేవి, లింగం శ్రీనివాస్, లక్ష్మణ్ కుమార్,బద్రి శ్రీనివాస్, స్రవంతి, మంజుల, ఖాజాబీ, విద్యార్థులు పాల్గొన్నారు.



## ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



**మంథని మార్చి 13 (నినాదం న్యూస్)**
ముత్తారం మండలంలోని ఖమ్మం పల్లి గ్రామం నుండి అడవి శ్రీరాంపూర్ ఓడేడు వరకు 15 కిలోమీటర్ల రోడ్డు, నిధులతో మంజూరు చేసిన ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి నాగిని జగన్మోహన్రావు ముత్తారం మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతి అని మంథని నియోజకవర్గంకు అభివృద్ధి పనులను మంజూరు చేస్తూ రాష్ట్రంలోనే మంథని నియోజక వర్గాన్ని ఉన్నతమైన స్థానంలో ఉంచడానికి కృషి చేస్తున్నందుకు మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## యాదవ కుర్మ కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం

**మంథని మార్చి 13 (నినాదం న్యూస్)**
రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో 16 కార్పొరేషన్ లలో అందులో ఒక్కటైన యాదవ కుర్మ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని యాదవ సంఘం నాయకులు మాదరబోయిన కిషన్ అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ కర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల వెనకబడిన యాదవ కుర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని చదువుకున్న యాదవ కుర్మ యువతకు ఉపాధికి కొరకు లోన్ లు రావడం వలన వారికీ ఉపాధి లభిస్తుందని ఏది ఏమైనా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడన్ని యాదవ సంఘమ్ నాయకునిగా యాదవ కులస్తుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాము.



# పీఎం రోడ్ షోను జయప్రదం చేయండి





## ● మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్



**మల్కాజిగిరి, మార్చి 13(నినాదం న్యూస్):** వచ్చే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 15వ తేదీన జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో రోడ్ షోను జయప్రదం చేయాలని మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ రాకను పురస్కరించుకొని బుధవారం మల్కాజిగిరిలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఈటల పాల్గొని మాట్లాడారు. ప్రధాని రోడ్ షో ను నిర్వహిస్తున్నట్లు, బిజెపి కార్యకర్తలు అందరూ కలిసి ప్రజలు భారీ ఎత్తున పాల్గొనేటట్లు చేయాలన్నారు. మల్కాజిగిరి లో ఇది ఒక పెద్ద పండగ కార్యక్రమం లాగా ప్రధాని నరేంద్ర మోడీ రోడ్ షో నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు చంద్ర శేఖర్, రామచందర్ రావు, కాసం వెంకటేశ్వర్లు, ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఆర్కే శ్రీనివాస్, డివిఎన్ వెంకటేష్ మల్కాజ్గిరి అసెంబ్లీ కన్వీనర్, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ సునీత యాదవ్, భాను ప్రకాష్, బాలచందర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుల కల నెరవేరింది

- ● మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్‌లో చేర్చడంపై హర్షం
- ● అన్ని కుల సంఘాలకు సమ న్యాయం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- ● తెలంగాణ మున్నూరు కాపు మహా సభ కార్యవర్గసభ్యుడు సిరిగిరి రాజు



**మల్కాజిగిరి, మార్చి 13(నినాదం న్యూస్):** ఎన్నో సంవత్సరాల మున్నూరు కాపుల కల నేడు సాకారమైందని తెలంగాణ మున్నూరు కాపు మహా సభ కార్యవర్గ సభ్యుడు సిరిగిరి రాజు అన్నారు. కార్పొరేషన్ ప్రకటన చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేసారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

**కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు...**

మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్ లో చేర్చడం పట్ల తెలంగాణ మున్నూరు కాపు మహా సభ కార్యవర్గ సభ్యుడు సిరిగిరి రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కల మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్ లో చేర్చడమని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ కల నెరవేర లేకపోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మున్నూరు కాపు సంఘాన్ని కార్పొరేషన్ లో చేరుస్తున్నారని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని కుల సంఘాలకు తప్పకుండా సమన్యాయం జరుగుతుందన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వమన్నారు. మున్నూరు కాపు సంఘ ప్రజలు ఏకతాటిపై నిలబడి అభివృద్ధికి కృషి చేయాలని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే దిశగా అడుగులు వేయాలని కోరారు.

## చంద్రదాన గ్రామంలో కరపత్రాలు ఆవిష్కరణ

**మహేశ్వరం, మార్చి 13 ( నినాదం న్యూస్)**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో ఈ నెల 26 న భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ దేశానికే ఆదర్శనీయుడు, మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ వద్ద ఆవిష్కరణ పండుగను పురస్కరించుకొని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఈనెల 26న స్థానిక ప్రజలందరూ నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు కానుగ జంగయ్య, సర్పంచ్ బక్కి కుమార్, ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్, కటికల శేఖర్ యాదవ్, జగదీష్,శివ, వంశీ,తేజ, అఖిల్,రవి,మధు, పాల్గొన్నారు.



## మరకత గణపతికి విశేష పూజలు

**అల్వాల్, మార్చి 13( నినాదం న్యూస్):** మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కన్నాజిగూడలో ప్రపంచంలో అరుదైన అత్యంత విశిష్టమైన మరకతంలో మరిచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి శుభ బుధవారం 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేష అభిషేకాలు మోదకములు మల్లె తామెర పువ్వులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వహకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. బుధవారం పూజలో పాల్గొన్న వారికి ఆరోగ్యము దైవాన్ గ్రహము ఆయురారోగ్య ఐశ్వర్య అభివృద్ధి కీర్తి ప్రతిష్టలు వ్యాపార బుద్ధి కలుగుతాయి అని ఆలయ అభివృద్ధికి భక్తుల తోడ్పాటు అవసరమని ఎవరైనా విరాళాలు ఇచ్చిన ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని భక్తులను కోరారు మరకత శ్రీ లక్ష్మీ గణపతి అన్న ప్రసాదం ట్రస్ట్ ద్వారా ప్రతిరోజు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర చిలకలగూడ చౌరస్తాలో బసవతారక రామ క్యాన్సర్ హాస్పిటల్ దగ్గర అన్న ప్రసాద వితరణ జరుగుతుందని అన్నార్తులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక మొత్తంలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వానికి ఋణపడి ఉంటాం

**చొప్పదండి మార్చి 14(నినాదం న్యూస్):** మొదటిసారిగా పద్మశాలిల అభివృద్ధికై పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి కాంగ్రెస్ ప్రభుత్వానికి చొప్పదండి మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ రమేష్ హర్షం వ్యక్తం చేస్తు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. గత ప్రభుత్వం మా ఓట్లు దండుకున్నారు కానీ మమ్ములను , మా కులాన్ని పట్టించుకున్న పాపాన పోలేదనీ ,కానీ కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత 90 రోజుల్లోనే మా పద్మశాలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి మా జీవితాల్లో వెలుగులు నింపడం కోసం. మా జీవితాల్లో మార్పు కోసం. మా పద్మశాలిలు ఎదుగుదల కోసం మాయొక్క ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మాకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారికి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారికి జీవితాంతం రుణపడి ఉంటామని పద్మశాలి కుటుంబ సభ్యులందరికీ తరపున తెలియజేసారు.



# మార్చి 15 నుండి ఒంటిపూట బడులు నడపాలి

● టిపిటిఎఫ్ సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్

**సత్తుపల్లి, మార్చ్ 13 (నినాదం న్యూస్)** తీవ్రమైన ఎండలు, ఉష్ణోగ్రతలు ఉన్న దృష్ట తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జారీ చేసిన విద్యాశాఖ నిబంధనల మేరకు ఈనెల 15వ తారీకు నుండి అన్ని ప్రైవేట్ పాఠశాలలో కచ్చితంగా ఒంటిపూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ మల్లెల్లి అన్నారు. బుధవారం నాడు సత్తుపల్లిలో జరిగిన సంఘ సమావేశంలో మాట్లాడుతూ ఈ సంవత్సరము ఫిబ్రవరి నుండే విపరీతమైన ఎండలు ఉన్న దృష్ట్యా విద్యాశాఖ నిబంధనలు ఏ విధంగా ఉన్నాయో అదేవిధంగా మార్చి 15 నుంచి ఒంటి పూట బడులు నడపాలని అన్నారు. విద్యార్థులకు వేసవికాలంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చల్లని నీరు, ఫ్యాన్ వసతులు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు వడదెబ్బలు తగలకుండ సంబంధిత యాజమాన్యాలు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒంటి పూట పిల్లలకు మాత్రమే సెలవు ఇచ్చి ఉపాధ్యాయులని క్యాంపెనింగ్ పేరుతో ఎండలో హింసించే ప్రైవేటు విద్యా సంస్థల యజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను, జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ బాధ్యులు వంశీ, మురళి, అంజయ్య, గోపాలరావు మండల నాయకులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎంఎన్ఆర్

**ఆర్మూర్, మార్చ్ 13( నినాదం న్యూస్)** ఆర్మూర్, మున్నూరు కాపు కార్పొరేషన్ ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్మూర్, ప్రాంతంలో అత్యధిక మున్నరుకపు కులస్తులు ఉన్న మా ఆర్మూర్ నియోజకవర్గంలో మున్నురుకపులకు ఏళ్ళవెళ్ళలో కృషి చేస్తున్న మా నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి,కి తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కుల బాంధవులందరి తరపున ఆర్మూర్ నియోజకవర్గ మున్నురుకపుల తరుపున కృతజ్ఞత అభినందనలు తెలిపిన మున్నురుకపు ఆర్మూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మల్యాల నర్సారెడ్డి,



# వీరశైవ లింగాయత్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

● పిసిసి సభ్యులు కె శ్రీనివాస్

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 13 (నినాదం న్యూస్):** వీరశైవ లింగాయతుల కుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలుపుతూ నారాయణఖేడ్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పిసిసి సభ్యులు కే శ్రీనివాస్ బుధవారం రోజు గాంధీభవన్లో పాలాభిషేకం చేశారు. అదేవిధంగా దాదాపు 150 మంది లింగాయత్ కులస్తులతో గాంధీభవన్లో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు రాష్ట్రంలోని బీసీ కులాలు కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని కే శ్రీనివాస్ మీడియాతో అన్నారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్, ఆగమప్ప, నాగరాజ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్సిని గాంధీభవన్‌లో బుధవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో కలిసి నేరేడ్ మెట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

*- మల్కాజిగిరి, మార్చి 13(నినాదం న్యూస్)*



# 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేసిన కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, మార్చి 13 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్ సర్కిల్ సూరారం కాలనీ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ లను సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గుడిమెట్ల హేమలత సురేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు సాధించుటకు విద్యార్థులు ఇష్టంతో చదివి ఫలితాలు సాధించాలని సూచించారు. మీరు సాధించే ఫలితాలు మీ తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు, స్థానిక ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తనయుడు సోమశేఖర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

● మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**కారేపల్లి, మార్చి 13 (నినాదం న్యూస్):** తెలంగాణ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం చేశారు. కారేపల్లి మండల కేంద్రంలోని పగడాల మంజుల ఇంటి ఆవరణలో మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మున్నూరు కాపు కులస్తులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ.. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా సహకరించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్,రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, వైరా శాసనసభ్యుడు



మాలోతు రాందాసు నాయక్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పగడాల మంజుల,గమిడి నరసింహారావు, ముత్యాల సురేష్,తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు,అడప పుల్లారావు,కంచి రమేష్, నూకల నగేష్,బండి శ్రీనివాసరావు,బండి వెంకన్న, కవాటి సురేష్,నర్సింగ్ అశోక్,ఆది సతీష్,నూకల శ్రీధర్, కేతిమల్ల పృథ్వీరాజ్,కందుల భద్రయ్య పాల్గొన్నారు.